# Field Visit in Dravidian University

**తేది: 10.12.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో సోమవారం శాంతిపురం మోడల్ స్కూల్ 8, 9, 10వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులు 90 మంది క్షేత్ర పర్యటనలో భాగంగా విచ్చేశారు. వీరు ద్రావిడ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలోని ల్యాబ్‌లు, లైబ్రరీ, తరగతి గదులను సందర్శించారు. విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.కిరణ్‌కుమార్, ఆచార్య అనురాధ, డా.కళావతి, విద్యార్థినీ విద్యార్థులతో కంప్యూటర్ల గురించి, ఇంటర్‌నెట్ గురించి అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన విద్యార్థినీ విద్యార్థులు వారి ఉపాధ్యాయులు విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ, సెమినార్ హాలు, ఆడిటోరియం, జానపద అధ్యయన శాఖ భవనాలను సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య గారు మాట్లాడుతూ... భావితరాల భవిష్యత్తుకు పట్టుకొమ్మలు విద్యార్థులు అన్నట్టు భవిష్యత్తులో ద్రావిడ విశ్వవిద్యాలయ పరిశోధకులుగా వర్సిటీని సందర్శించిన విద్యార్థినీ విద్యార్థులు గొప్ప పరిశోధకులు, విద్యావంతులు అయి ఉన్నత పదవులను చేపట్టాలని కోరుకుంటూ వారిని అభినందించారు.

